manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 235 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం | 28.02.2025





# 94.31 % పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్
- పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా
- బ్యాలెట్ బాక్స్ లతో నల్లగొండకు తరలిన సిబ్బంది

2 లో



3 లో

## సోమేశ్వరాలయంలో భక్తుల సందడి



3 లో

## చిన్ని మల్లన్న ఆలయంలో పెద్ద పట్నం

General News



# 94.31 శాతం పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్
- పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా
- బ్యాలెట్ బాక్స్ లతో నల్లగొండకు తరలిన సిబ్బంది





**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో 94.31 శాతంగా పోలింగ్ నమోదైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 12 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పోలింగ్ కేంద్రం నంబర్ 5 ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 94.13 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 6 జెడ్పీహెచ్ఎస్, పాలకుర్తిలో 89.29 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 7 జెడ్పీపీఎస్ఎస్, కామారెడ్డిగూడెంలో 98.08 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 8 జెడ్పీపీఎస్ఎస్, కొడకండ్లలో 96.88 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 9 జెడ్పీపీఎస్ఎస్, తరిగొప్పులలో వంద శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 10 జెడ్పీఎస్ఎస్, వెస్ట్ జాఫర్గడ్ లో వంద శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 11 జెడ్పీపీఎస్ఎస్, బచ్చన్నపేటలో 87.14 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 12 జెడ్పీపీఎస్ఎస్ (బాలికల), ఘనపూర్ (స్టేషన్)లో 98.51 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 13 జెడ్పీపీఎస్ఎస్, ఈస్ట్ నర్మేటలో 96.77 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 14 జెడ్పీపీఎస్ఎస్, రఘునాథపల్లిలో 97.87 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 15 జెడ్పీఎస్ఎస్, లింగాల ఘనపురంలో 93.62 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 16 జెడ్పీపీఎస్ఎస్, చిల్పూర్ లో 93.75 శాతంగా పోలింగ్ నమోదైందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో మొత్తం 1,002 ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 945 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. అదే విధంగా జిల్లాలోని 12 మండలాల్లోని 12 పోలింగ్ కేంద్రాల కు కేటాయించి న నాలుగు రూట్ల నుండి పోలైన ఓట్ల పోలింగ్ బాక్స్ లతో సిబ్బంది నల్గొండలోని రిసెప్షన్ కేంద్రానికి తరలి వెళ్లారని తెలిపారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

## – ఎన్నికల సరళిని పరిశీలించిన సిద్ధిపేట అదనపు కలెక్టర్



చేర్యాల, మన చౌరాస్తా : వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ, అధ్యాపకుల ఎమ్మెల్సీల ఎన్నికలు చేర్యాల మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసాయి . మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్లో జరుగుతున్న ఎన్నికల సరళిని సిద్ధిపేట అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పర్యవేక్షించారు. ఓటర్లు ఎలాంటి అసౌకర్యాలు కలుగా కుండా చూసుకువాలని అధికారులకు సూచించారు.మండల వ్యాప్తంగా 124 మంది ఉపాధ్యాయులకు ఓటుహక్కు ఉండగా ఉండగా ఇందులో ఇద్దరు ఓటర్లు మరణించారు. 122 మంది ఓటర్లకు గాను 117 మంది ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్సై నవీన్ అధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# చేర్యాల అయ్యప్ప ఆలయంలో అన్నపూజలు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలోని శివలింగానికి గురువారం అన్నపూజ నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త దంపతులు శివలింగానికి పంచామృతభిషేకాలతో పాటు రుద్రాభిషేకం, బిల్వార్చన వివిధపత్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా మహాశివరాత్రి పర్వదినం గురించి భక్తులకు వివరించారు. చివరగా అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో అన్నపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి సాయం

**పాలకుర్తి, మన చౌరాస్తా :** మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీకి చెందిన యాటాల ఆగయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య గురువారం పరామర్శించి 50 కిలోల బియ్యంను కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. బహుజన కులాల ఐక్య వేదిక నాయకులు గుమ్మడి రాజుల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి వెంకటేశ్వర్లు, దౌపాటి రవి, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సునీల్ మహాజన్, గాదెపాక రాంచందర్, రెహమాన్, ఎడవెల్లి కుమార్ , గాదెపాక మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల యంత్రాల పరిశీలన

**పాలకుర్తి, మన చౌరాస్తా :** ప్రభుత్వం అందించే చౌక ధరల సరుకులను అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ డీలర్లు తప్పక అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గురువారం ఆయన డీలర్లకు అందించిన యంత్రాలను పరిశీలించి స్టాంపింగ్ లు వేశారు. యంత్రాలు అందజేశారు. తూకంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన సరుకులు అందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ రాకేష్, డీలర్ల సంఘం నాయకులు రమేష్ వెంకటేశ్వర్లు శత్రు పాల్గొన్నారు.

Local News



# చిన్ని మల్లన్న ఆలయంలో పెద్ద పట్నం

**శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు**

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణంలోని చిన్ని మల్లన్న ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం అర్ధరాత్రి ప్రారంభమైన పెద్ద పట్న కార్యక్రమం గురువారం ఉదయ వరకు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఒగ్గు పూజారుల డమరుక నాదాల మధ్య మంత్రోచ్చారణతో భక్తిశ్రద్ధలతో వేసిన పెద్ద పట్నానికి వచ్చిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయి మల్లన్న నామస్మరణ చేస్తూ పులకితులయ్యారు. ఈ సందర్భంగా చిన్ని మల్లన్న దేవాలయ అధ్యక్షుడు ఆడెపు చంద్రయ్య ఆధ్వర్యంలో దేవాలయ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి కల్యాణము, అభిషేకం తో పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు ఇప్ప కాయల మల్లేశం, ధర్మకర్తలు దూడం వెంకటేశం, నాగుల వెంకటేశం, తవుట రవీందర్, గోనె కిషన్ రావు, మలిపెద్ది రామచంద్రం, ఇప్పకాయల రామచంద్రం, కుడిక్యాల నరేష్, వేముల పుండరీకం, మండల భాగ్య నరహరి, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు మహేష్, మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, సిరిముల్లా పరమాత్మ, ఇప్పకాయల యాదగిరి, మలిపెద్ది వెంకటేశం, ఆడేపు యాదగిరి, కొంపెల్లి కనకయ్య, దాసరి బాలరాజు, బీర్కూరి శ్రీనివాస్, మంచాల కొండయ్య, అంబాల బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## పంగిడి మల్లన్న ఆలయంలో...

**తరిగొప్పుల, మన చౌరాస్తా :** భక్తుల కొంగు బంగారంగా పేరున్న పంగిడి మల్లన్న పెద్ద పట్నం కార్యక్రమం భక్తుల కోలాహం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. గురువారం తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం శివారులోని పంగిడి మల్లన్న వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మహాశివరాత్రి ని పురస్కరించుకుని తెల్లవారుజామున స్వామి వారి పెద్ద పట్నం కార్యక్రమాన్ని బెల్లం పరమేశ్వర్, బెల్లం నరసయ్య కళాబృందం సుమారు మూడు గంటలకు పైగా పంచవర్ణాలతో పెద్దపట్నాన్ని వేశారు. రాత్రంతా శివనామస్మరణలతో జాగారం చేసిన భక్తులు పెద్దపట్నాన్ని తొక్కేందుకు ఉత్సాహం కనబరిచారు. ముందుగా ఆలయ పూజారులు, యాదవ సంఘం సభ్యులు ఉత్సవ విగ్రహాలను తీసుకొని పట్నం దాటారు. అనంతరం భక్తులను అనుమతించడంతో శివసత్తులు కేకలతో పట్నం పైకి ఒక్కసారిగా దూసుకెళ్లి ఆటపాటలతో ఆనందం పొందారు. కార్యక్రమంలో మేకల రాజు, గడ్డి మొగిలి, కాసాని గాలయ్య, బుట్టి శ్రీశైలం, బుట్టి గట్టయ్య, కుంభం రమేష్, పెండ్లి సంపత్, అపరాప రమేష్, కాసాని సంపత్, గాలి బిక్షపతి, గాలి పోశయ్య, అపరాప కనకయ్య, రాజు, మానుక కనకరాజు, యాదయ్య, కాటం మల్లేష్, సారయ్య పాల్గొన్నారు.





## సోమేశ్వరాలయంలో భక్తుల సందడి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు, మహా జాతర కొనసాగుతుంది. గురువారం ఎడ్ల బండ్లు తిరుగుట కార్యక్రమం పాటు రథోత్సవాన్ని ఆలయ సిబ్బంది, అర్చకులు వైభవంగా నిర్వహించారు. భక్తుల రద్దీ ఏకదాటిగా కొనసాగుతోంది. గిరిజన తండాలకు చెందిన పలువురు ఎడ్ల బండ్ల పై వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించారు. ఈ ఓ మోహన్ బాబు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.






## పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** వ్యాపారులు పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ రిజ్వన్ బాషా కోరారు. గురువారం ఓ బట్టల షాప్ లో మున్సిపల్ సిబ్బంది చేస్తున్న ఆస్తి పన్ను వసూలు విధానాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ నేపథ్యంలో సదరు షాపు యజమాని పోతారం రాజు చెల్లించాల్సిన పన్ను మొత్తాన్ని కలెక్టర్ చేతుల మీదుగా కమిషనర్‌కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పన్ను వసూళ్లు వేగవంతంగా జరుగుతుందని, గ్రామ పంచాయతీ స్థాయిలో 95 శాతం పన్ను వసూళ్లు పూర్తయ్యిందని, మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు 44 శాతం పన్ను వసూళ్లు అయ్యాయని పేర్కొన్నారు. మార్చి 31 వరకు వంద శాతం పన్ను వసూళ్లు జరిగేలా మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలన్నారు. పన్ను చెల్లించడం కేవలం చట్ట పరమైన బాధ్యత మాత్రమే కాదని.. పట్టణ అభివృద్ధికి పన్ను చెల్లింపులు ఎంతో కీలకమన్నారు. బకాయిదారులు కూడా సకాలంలో పన్ను చెల్లించి బకాయిలను క్లియర్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.






# ఛావా వసూళ్ల సునామీ

విక్కీ కౌశల్ నటించిన 'ఛావా' సినిమా వీకెండ్‌లోనే కాదు, వీక్ డేస్ లోనూ మంచి వసూళ్లు సాధిస్తోంది. ఫలితంగా ఈ సినిమా కలెక్షన్లు అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా రన్ చూస్తుంటే మూడో వారంలో మరిన్ని రికార్డులు బద్దలయ్యే అవకాశముందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 'ఛావా' సినిమా ఇంత పెద్ద హిట్ అవుతుందని చాలా మంది ఊహించలేదు. ఎందుకంటే విడుదలకు ముందు అడ్వాన్స్ బుకింగ్స్ అంత బాగా లేవు. కాబట్టి సినిమా సూపర్ హిట్ అవుతుందన్న అంచనాలే లేవు. కానీ తీరా థియేటర్లలో విడుదలైన తర్వాత ఈ సినిమా అందరి అంచనాలను తలకిందులు చేసింది. అన్ని వర్గాల నుంచి ఛావా సినిమాకు సానుకూల స్పందన వచ్చింది. దీని ఫలితంగా సినిమా కలెక్షన్లు అమాంతం పెరిగాయి. తాజాగా ఛావా సినిమా కలెక్షన్లు 400 కోట్ల రూపాయలు దాటాయి. ఇది నటుడు విక్కీ కౌశల్ కెరీర్‌లో అతిపెద్ద విజయం అని చెప్పవచ్చు. ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా 'ఛావా' సినిమా తెరకెక్కింది. చారిత్రక కథ కలిగిన ఈ సినిమాను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రష్మిక మందన్నయేసు బాయి పాత్రలో నటించింది. అక్షయ్ ఖన్నా ఔరంగజేబు పాత్రను అద్భుతంగా గ్రేట్ కమ్ బ్యాక్ ఇచ్చాడు. ఇలా అందరి కృషి వల్లే ఈ సినిమా సూపర్ హిట్ అయింది.'ఛవా' సినిమా ఫిబ్రవరి 14న విడుదలైంది. ఈ సినిమా 13 రోజుల్లో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద మొత్తం రూ. 397 కోట్ల కలెక్షన్లు రాబట్టింది. 14వ రోజు ప్రారంభం నాటికి ఇది రూ.400 కోట్లు దాటింది. ఈ జోరు చూస్తుంటే మరికొన్ని రోజుల్లోనే ఈ మూవీ రూ. 500 కోట్ల క్లబ్ లో చేరే అవకాశముంది. 'ఛావా' చిత్ర బృందం ఈ విజయాన్ని పండగలా జరుపుకొంటోంది. శివరాత్రి పండుగ సెలవులు కావడంతో ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో ఛావా సినిమా హాళ్లకు క్యూ కడుతున్నారు. ఈ సినిమా భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా బాగా ఆడుతోంది. ఇక రష్మిక మందన్న సూపర్ హిట్ చిత్రాల జాబితాలో 'ఛావా' కూడా చేరిపోయింది. ఆమె గతంలో నటించిన 'యానిమల్', 'పుష్ప 2' సినిమాలు కూడా బ్లాక్ బస్టర్లుగా నిలిచాయి. ఇప్పుడు 'ఛావా' కూడా విజయం సాధించడంతో పాన్ ఇండియా సినిమాలకు రష్మిక లక్కీ హీరోయిన్ గా మారిపోయింది.